# సభ్యత

**శ్రీ కొడవటిగంటి కుటుంబరావు**

తమలపాకులమ్మేవాడు లెక్క పొరపాటుపడ్డాడు. అంతకన్న ఇంకేమీ లేదు. వాడికి నేను మెల్లిగా నచ్చచెప్పుతున్నా. నేను చెప్పే లెక్క అర్థం చేసుకోవటానికి వాడుకూడా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇంతలో ఆ పక్క భాగంలోనుంచి ఉమా మహేశ్వరమ్మొచ్చి గయ్యాళి గచ్చపొదలాగా వాడిమీద పడవలిసిన అవసరంలేదు.

"వీళ్ల బతుకులే ఇంతండీ, అక్కగారూ దొంగముండా కొడుకులు, మాదర్చోదులు. చూశారా? అణా ఎక్కువ కాజెయ్యాలని ఎంత ఎత్తువేశాడో!" అంటూ, నన్ను చాలా పెద్దగండంనుంచి తప్పిస్తున్న దానిలాగా, ఆవిడ సహాయం లేకపోతే నా కొంప నిలువునా కూలిపోయే దన్నట్టుగా కేకలు పెట్టింది.

తమలపాకులవాడు, అసలే కంగారులో ఉన్నాడేమో, మరింత కంగారుపడి తెల్లమొహంవేసి, నే చెప్పిన ప్రకారమే డబ్బులు తీసుకోవటానికి ఒప్పుకుని నేనిచ్చిన అర్థరూపాయిలో పావలా అర్థణా మినహాయించుకుని మూణ్ణాల్నర ఇవ్వటానికి బదులు పావలా అర్థణా ఇచ్చేశాడు.

వాడికి అణా తిరిగి ఇచ్చా.

ఎందుకిచ్చారండీ, అక్కగారూ. ఉంచేసుకోలేక పోయారా? మీ అణా కాజెయ్యాలని వాడు ప్రయత్నించలా?" అన్నది ఉమ్మాయమ్మ.

నాకు మండిపోయింది. ఆ తమలపాకుల వాణ్ణి ఆవిడతో పోలిస్తే దేవతలా కనిపించాడు. అటువంటి వాణ్ణి ఈవిడ అంత చులకనగా చూడటం అక్రమంగా కనిపించింది. కాని విశేషమేమో తమలపాకుల వాడేమో తక్కువ వాడాయె. ఉమ్మాయమ్మేమో పాటిదాయె. వాడి ఎదట ఆవిణ్ణి చివాట్లెయ్యటం సభ్యతగా కనిపించలా.

నా దారిన నేనింట్లోకి వచ్చేశా.

నాలుగయిదు నిమిషాలు గడిచిందేమో. బయట అట్టహాసంగా కేకలు వినపడ్డాయి. ఉమ్మాయమ్మగారు ఎవరి మీదో కేకలు వేస్తున్నట్టుంది. నాకెందుకు పోనిమ్మనుకున్నా.

"అమ్మా, అమ్మా," అనిపిలిచాడు తమలపాకుల వాడల్లే ఉంది. వస్తే కొంపోలు. నాకెందుకు జెడద? నేనువెంటనే పలకలా.

"ఆవిణ్ణెందుకు కేకలెడతావ్? ఆవిడసత్యసంధ్యురాలూ నేన బద్ధాల కోరునూనా? చాల్చాలు! ఇది మా బాగున్నదోయ్!" అంటున్నది అమ్మాయమ్మ.

వాడు మళ్ళా కేకలేస్తున్నాడు. బయటికి వెళ్ళా. తమలపాకులవాడేదో నాతో చెప్పబోతుంటే ఉమ్మాయమ్మ అడ్డంవచ్చి చాలా పెద్దగా, "చూశారుటండీ, అక్కగారూ? మీకు టోపీవేద్దామని చూసినట్టే నాకూ వేద్దామని చూస్తున్నాడు. చూశారా తెగువదారి తనం. నూరాకులు పుచ్చుకుంటే నూటపాతికాకులకు డబ్బివ్వాలిట, అన్నది.

ఆవిడ మొదట యాభై తీసుకున్నది. తరవాత మళ్ళీ పాతిక ఇమ్మన్నదిట, దాన్ని మళ్ళీ యాభై చేసిందిట. ఏదో గందరగోళం చేసింది. నూరాకులే ఇచ్చాడంటుంది ఉమ్మాయమ్మ. మొత్తం నూటపాతిక ఇచ్చానంటాడు తమలపాకులవాడు. నీకు లెక్కలు రావంటుంది ఉమ్మాయమ్మ. అందుకని నన్ను మోసం చేస్తావ్ అంటాడు తమలపాకులవాడు.

తమలపాకులవాడు నన్ను తీర్పు చెప్పమన్నాడు. నే నేమీ చూడలేదన్నాను. ఉమ్మాయమ్మను ఇంట్లోనుంచి ఆకులు తెమ్మన్నాడు. ఆవిడ తెచ్చింది. లెక్కపెడితే వందే ఉన్నాయి. ఇంకోపాతిక ఏవంటుంది ఉమ్మాయమ్మ. ఇంట్లో దాచిందంటాడు తమలపాకులవాడు.

వంటింట్లోకి రానిస్తే వెతికి చూపిస్తానంటాడు వాడు. వాణ్ణి ఇంట్లోకి ఎట్లా రానివ్వటం?

(47-వ పేజీ చూడండి)

గనోక్వీన్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.

వినపాముల సీతారామయ్య అండ్ కో.,
పార్కు రోడ్డు :: విజయవాడ.
గుంటూరు బ్రాంచి :: రైలుపేట, గుంటూరు.
ఏజన్సీలు : ఒంగోలు - చీరాల - బాపట్ల - పొన్నూరు - తెనాలి - నర్సారావుపేట - మార్కాపురం - ఏలూరు - రాజమండ్రి.
"పెట్టర్", "పెట్టర్-ఫీల్డింగ్" ఇంజన్లు, "కిర్లోస్కార్" పంపులు, చెఱకుగానుగలు, "కిర్లోస్కార్-బ్రష్" మోటారు పంపుసెట్లు.
సేల్సు - సర్వీసు గ్యారంటీ.,
—: డిస్ట్రిబ్యూటర్లు :—
కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు.

ప్రజాహెరాల్డు
ఆంధ్ర వార పత్రిక
ప్రతిచోట ఏజంట్లుకావాలి
వివరములు :
ప్రజాహెరాల్డు కార్యాలయం
సామర్లకోట
M. S. M.

# సభ్యత

(4-వ పేజీ తరువాయి)

"పోనీ మీరు వెళ్లి చూడండమ్మా" అన్నాడు వాడు నాతో.

అది సభ్యత కాదని వాడికి తెలీదు.

"ఒరే, ముందూ వెనకా చూడకుండా ఆవిడకి దొంగతనం అంటగడతావా? తప్పుకాదూ?" అన్నా.

"అంత గొప్పవారు దొంగతనం దేనికి చెయ్యాలో' అది చెప్పండి నాకు?" అన్నాడు వాడు.

నేను ఏంచెయ్యటానికీ శక్తిచాలిన దాన్నై ఉమ్మాయమ్మ కేసిచూశా.

"అక్కగారూ, మీరు లోపలికొచ్చి చూడండి, కావలిస్తే!" అన్నది ఉమ్మాయమ్మ. నన్ను రక్షించినందు కావిడకు వెయ్యిదణ్ణాలు లోపలే పెట్టుకుని ఆవిడ వెంట వాళ్ళ భాగంలోకి వెళ్ళా.

లోపలికెళ్ళగానే ఆవిడ విరగబడి నవ్వుతూ కొంగునోట్లో కుక్కుకుని, వాడు తన మోసం కనుక్కున్నాడన్నట్లు చేతులతో అభినయించింది. వంటింట్లో దాచిన పాతిక అకులూ చూపించింది.

"లేవని చెప్పండి, అక్కగారూ! ఏం చేస్తాడు, వెధవ? మీ దగ్గిర నిష్కారణంగా అణా కాజెయ్యాలని చూస్తేనే? వాడికంతే గావాలి." అన్నది ఉమ్మాయమ్మ కుట్రగా.

నేను బయటికొచ్చి, "లేదు, నాయనా! నువ్వేదో పొరపాటు పడ్డావు. నూరాకులకూ డబ్బు పుచ్చుకుపో!" అన్నా.

"పొరపాటేందబ్బా!" అంటూ వాడేదో గొణిగాడు.

వాణ్ణి చూస్తే నాకు కడుపు తరుక్కుపోయింది. కాని ఏం చెయ్యను? సభ్యత! ★

# నెహ్రూ ఉద్బోధ

(3-వ పేజీ తరువాయి)

అవినీతి. కాంగ్రెస్‌వారి అవినీతికి తక్కువైనదికాదు.

కాంగ్రెస్‌లో వైషమ్యాలకూ కక్షలకూ అధికారవాంఛ, వ్యక్తిగత వైషమ్యాలూ హేతువులైనమాట నిజమే. కాని వీనికి మరొక మూలకారణం ఉన్నదనేమాటను ఎవరూ విస్మరించరాదు. దేశీయ ఆర్థిక సమస్యలు పరిష్కారం కాకపోవడంవల్ల ప్రజలలో వచ్చిన అసంతృప్తితోపాటు, కాంగ్రెస్ వాదులు మనస్సంకోచాలకు లోనైనారు. స్వాతంత్ర్య సమరకాలంలో కాంగ్రెస్‌వాదులు నడిపిన కార్యక్రమానికి పరాజయమనేదిలేదు. విజయోత్సాహంతో అన్ని ఆటంకాలనూ అధిగమించి దీక్షతో కార్యమంత్ర నిర్వహించారు. అట్టిపరిస్థితులలో ఎన్ని అంతర్వైషమ్యాలున్నప్పటికీ కార్యదీక్షలో అన్నీ విస్మరించబడినాయి. సామాన్య వ్యక్తులు మహావీరులై రాణించగలిగారు. పరస్పర సహకారం దానంతటదే లభించింది. కాని స్వాతంత్ర్యసిద్ధితోపాటు పరిపాలనా బాధ్యత పైనబడగానే దేశవిభజనానంతర కల్లోలం అందరినీ కర్తవ్య విమూఢులను చేసింది. ఒకవంక లభించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి యావచ్ఛక్తినీ వినియోగించవలసిన అవసరం కలిగింది. మరొకవంక దేశీయ ఆర్థిక సమస్యల పరిష్కారానికి విషమపరిస్థితులు ఆటంకం కాగా, ఆర్థిక దుస్థితి ప్రజలను పెనగొన్నది.

ఈ పరిస్థితులలో దేశీయ సమస్యల నేరీతిగా పరిష్కరించాలో తెన్ను తెలియక కాంగ్రెస్‌వాదులు మాతృ సంస్థ పట్ల సంశయాత్ములైనారు. కర్తవ్య బోధ లేక దీక్షలోపించినందువల్ల మహావీరులైన ఆనాటి కాంగ్రెస్ వాదులే నేడు వైషమ్యాలకు లోనైనారు.

## Key Solution No 3

**అడ్డము:-** 1. లక్ష్మీక్రాస్‌వర్డ్స 3. సింగి, 5. తల్పలము, 7. కోటడు, 9. డక్క, 10. తడాగము, 16. నారికేడము, 17. ముద్దయ్య.

**నిలువు:-** 1. లచ్చికోడలు, 2. కల్పము, 4. గిరజ, 6. మగము, 8. అంబువు, 10. తల్గడ, 11. ముచ్చి, 12. టగరము, 13. కామకేళి, 14. లాడము, 15. ఆవు, 16. నారి.

మీకు ప్రయిజు వచ్చినది అని నమ్మకము ఉండి మీ పేరు ప్రయిజులిస్టులో లేనియెడల ప్రయిజులిస్టు ప్రచురించిన 10 రోజులలోగా Scrutiny claim మాకు రిజిష్టరీ పోష్టుద్వారా పంపవలయును. Scrutiny fee క్రింద రు. 2/- పంపవలయును.

**Laxmi Cross words**

## ఆంధ్రాక్రాస్‌వర్డ్సు

రాజమండ్రి

### కీసెల్యూషన్ నెం 3

**అడ్డము:-** 1 వినాయకుడు, 4 పూజనము, 6 అపరవము, 7 కటారు, 8 యామిని, 10 దీపము, 12 టప్పా, 13 మంత్రి, 17 అత్తిలము, 19 తంటాలమారి, 20 ఉమ.

**నిలువు -** 1 విద్వేషి, 2 నామాక్షి, 3 కుతుక, 4 పూప, 5 నవమి, 9 మాటలు, 10 దీర్ఘజిహ్వము, 11 పాటకుడు, 14 త్రికాణి, 15 నవ్వుటాల, 16 నాగలి, 18 రమ.


ప్రఖ్యాతి చెందిన యీ దిగువ పేర్కొన్న H. M. V. రేడియోలు మా రెడీస్టాకునుండి సప్లయి చేయబడును.

| | | | | | | | లిష్టుధర |
|---|---|---|---|---|---|---|---|
| (1) | H. M. V. | 5 వాల్వులు | - 3 బాండ్సు | - AC | - మోడల్ | E27 | - రు 495/- |
| (2) | ,, | 6 ,, | 5 ,, | AC | ,, | 5112 | - రు 750/- |
| (3) | ,, | 7 ,, | 5 ,, | AC | ,, | 5107 | - రు 995/- |
| (4) | ,, | 5 ,, | 5 ,, | 6 వోల్టుమీద పనిచేయు కారు బ్యాటరీ రేడియో | | 5605 | - రు 695/- |
| (5) | ,, | 5 ,, | 3 ,, | డ్రైబ్యాటరీ రేడియో | | E 16 B | రు 445/- |
| (6) | ,, | యెలక్ట్రికల్ రికార్డు ప్లేయరు | — | | | 5901 | - రు 325/- |

వివరములకు: **మాధవ అండ్ కో,** పో. బా. నెం 18, విజయవాడ.